రాగం : దేశ్ (హిం)

తాళం : త్రిస్ర (క), దాద్రా (హిం)

రచన : శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి

సంగీతం : కీ॥శే॥ తిరుపతి రామానుజ సూరి

గానం : బృందగానం

# 37. అదిగదిగో మా తల్లి

ప॥ అదిగదిగో మా తల్లి అందాల వల్లి

అతి పురాతన సహన తేజోవల్లి ॥అదిగదిగో॥

చ॥1 మందార మల్లికా చందన తరులతలతో

అలరారు సౌందర్య దీప్తి

ముంజేతి కంకణ మంగళ ధ్వనులతో

కదలాడు కారుణ్య మూర్తి ॥అదిగదిగో॥

చ॥2 పాపిటా మెరయు హిమవన్నగాలు

పాదాల జీరాడు గంగాతరంగాలు

కనులెత్తి కురిపించు దివ్యమౌ వరాలు

పలుకరించిన చాలు సంగీత స్వరాలు ॥అదిగదిగో॥

చ॥3 వెన్నలవలె పొన్నవలె మెత్తని మనసు

వెన్నెలవలె మిన్నులవలె చిరయశస్సు

విమల కేదారముల వెలుగొందురూపు

విజయగాథలతోటి మెరిసేటి చూపు ॥అదిగదిగో॥